క్లుప్తంగా

టీడీపీ అసత్య ప్రచారాలు మానుకోవాలి

కుక్కునూరు: వైఎస్సార్ సీపీ కార్యకర్తలు టీడీపీలో చేరినట్టు వస్తోన్న వార్తలను ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు ఎల్లంకి లక్ష్మణరావు తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కుక్కునూరు మండలం గుంపెనపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు నరుకుల సతీష్ నరకుల నాగేశ్వరరావు, వల్లే మధు, వల్లే ప్రతాపు, వల్లే సత్యనారాయణ, వాదం గంగరాజు, వాదం రామాంజనేయులు, శివయ్యలు తమ పార్టీలో చేరారని టీడీపీ నాయకులు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. పైన పేర్కొన్న వారంతా టీడీపీ నాయకులు వచ్చినప్పుడు ఇంటి వద్ద లేరని చెప్పారు. మైలేజ్ పెంచుకోవడానికి టీడీపీ నాయకులు పడరాని పాట్లు పడుతున్నారని, వారు ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన వైఎస్సార్ సీపీకి ఆదరణ తగ్గదని అన్నారు. ఇకనైనా అసత్య ప్రచారాలకు దూరంగా ఉండాలని, పారదర్శకంగా రాజకీయాలు చేయాలని హితవుపలికారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీలు



బుట్టాయగూడెం శివాలయం వద్ద వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులు

బుట్టాయగూడెం: సార్వత్రిక ఎన్నికల దగ్గర పడుతున్న నేపథ్యంలో పోలవరం నియోజకవర్గంలో వాహనాల తనిఖీలను పోలీసులు ముమ్మరం చేశారు. బుధవారం స్థానిక శివాలయం వద్ద, బస్‌స్టాప్ వద్ద ఎస్సై వెంకన్న ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకన్న మాట్లాడుతూ నగదు, అక్రమ మద్యం రవాణాను అరికట్టేందుకు ఎస్పీ మేరీ ప్రశాంతి, డీఎస్పీ, సీఐ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేస్తున్నామని చెప్పారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ ప్రత్యేక కృషి చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



చిన్నారులకు న్యూట్రిషన్ ఫుడ్ అందిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: స్థానిక సాయి స్ఫూర్తి ఆసుపత్రిలో ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆసుపత్రి వైద్యులు రత్న పీడీయాట్రిక ఆధ్వర్యంలో తలసేమియా బాధిత చిన్నారుల కోసం మెగా రక్తదానం శిబిరం ఏర్పాటుచేశారు. చిన్నారులకు న్యూట్రిషన్ ఫుడ్ అందజేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఎండీ డాక్టర్ రామకృష్ణ, వైద్యులు సంకు మురళీకృష్ణ, సీతారామ్, వాసిరెడ్డి శ్రీనివాస్, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పుల పంపిణీ



రామాలయం వద్ద స్లిప్పులను పరిశీలిస్తున్న ఓటర్లు

కొయ్యలగూడెం: మరో నాలుగు రోజుల్లో ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో బుధవారం ప్రధాన రాజకీయ పార్టీల బూత్ కన్వీనర్లు గ్రామాల కూడళ్ల వద్ద ఓటరు స్లిప్పుల పంపిణీకి శ్రీకారం చుట్టారు. రెవెన్యూ సిబ్బందిని ప్రభుత్వం నియమించడంతో ఓటర్ స్లిప్పులు పంపిణీ సజావుగా కొనసాగుతోంది. కొన్నిచోట్ల సాంకేతిక కారణాలతో ఓటర్ల జాబితాలో పేరు లేకపోవడంతో ఓటర్లు తమ వద్ద ఉన్న పాత ఓటర్ ఐడి కార్డును తీసుకొచ్చి పరిశీలించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

ఊపందుకున్న ఉపాధి హామీ పనులు



ఉపాధి కూలీలకు కూల్ డ్రింక్స్ అందిస్తున్న ప్రజాప్రతినిధులు

కొయ్యలగూడెం: ఉపాధి హామీ పనులు ఊపందుకున్నాయి. ఎన్‌ఆర్‌ఈజీఎస్ శాఖ ద్వారా పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. కొయ్యలగూడెం మండలం రాజవరం గ్రామం పెద్ద చెరువులో ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఉపాధి 450 మంది కూలీలకు ప్రజాప్రతినిధులు శీతల పానీయాలు అందజేశారు. తమ సొంత ఖర్చులతో వారం రోజులపాటు ఎండ తీవ్రతల దృష్ట్యా శీతలపానీయాలు అందజేస్తామని మాజీ వైస్ ప్రెసిడెంట్ నేలపోలు సూరిబాబు, శ్రీరంగ నిలయం కాశీ విశ్వనాథ్‌లు పేర్కొన్నారు. మండలంలోని 17 పంచాయతీల పరిధిలో పనులు ప్రారంభించగా, ఐదువేల మంది కూలీలు పనులకు హాజరవుతున్నారని ఏపీఓ నాగేశ్వరరావు బుధవారం తెలిపారు.

జగనన్నతోనే ప్రతి కుటుంబానికీ మేలు



నాగిరెడ్డిగూడెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజు



విజయరాజు ప్రచారంలో భారీగా పాల్గొన్న మహిళలు

వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి విజయరాజు

చింతలపూడి : అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికీ మేలు చేసిన జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి కంభం విజయరాజు పిలుపునిచ్చారు. బుధవారం చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం, ఆంథోని నగర్, రాఘవాపురం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయరాజు మాట్లాడుతూ ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని చెప్పారు. పేదలకు కనీవినీ ఎరుగని రీతిలో సీఎం జగన్ సంక్షేమ పథకాలు అందజేశారని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ఏలూరు ఎంపీ అభ్యర్థి కె.సునీల్ కుమార్ యాదవ్‌ను, తనను ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. చింతలపూడి ఎన్‌వీఎన్ కాలనీ నుంచి నాగిరెడ్డిగూడెం గ్రామం వరకు బైక్ ర్యాలీ, రోడ్ షో నిర్వహించారు. గ్రామానికి కావాల్సిన సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ ఎం రాంబాబు, పట్టణ సచివాలయాల కన్వీనర్ బి.చెంచమరాజు, పార్టీ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్యదర్శి ఎం ఇమ్మానియేలు, వెంపా కష్ణ, ఎస్ కాంతారావు, జి.రాజేష్ నాయుడు, రామరాజునాయక్, వడిత్యా కోట్లు, దేశావతు బొద్దు, ఇస్లావతు వెంకటేశ్వరరావు, రవి, వెంకా, ఆర్‌వీ రామారావు, త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, ఎం దుర్గారావు, ఎం దిలీప్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ మోసపూరిత వాగ్దానాలు నమ్మొద్దు

టీడీపీ చెప్పే మోసపూరిత వాగ్దానాలను నమ్మి మోసపోవద్దని వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కంభం విజయరాజు ప్రజలను కోరారు. చింతలపూడి మండలం రాఘవాపురం, యండపల్లి, లింగగూడెం గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను నేరుగా కలిసి గతంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి సంక్షేమ పాలనను ప్రజల ఇంట వద్దకే జగన్‌మోహన్ రెడ్డి తీసుకొచ్చారని వివరించారు. జగనన్నను రెండోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. పేదల కోసం సీఎం జగన్ నవరత్న పథకాలను ప్రవేశపెట్టి రూ.2.70 లక్షల కోట్లు నేరుగా అక్క, చెల్లెమ్మల ఖాతాల్లో జమచేశారని వివరించారు. టీడీపీ హయాంకు, ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనకు మధ్య ఉన్న తేడాను గమనించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. 2014లో టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను నిలువునా మోసం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్, ఎంపీపీ బి.రాంబాబు నాయక్, గిరి భోగారావు, చుండూరి నాగేశ్వరరావు, మోరంపూడి శ్రీనివాసరావు, గద్దే ప్రసాద్, గుత్తా కిషోర్, నాగబాబు, టి.రాజు, ఎంపీటీసీ వెంకటేశ్వరరావు, సువార్తమ్మ, నాగసుబ్బారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీకి ఓటేస్తే పథకాలు రద్దే



ధర్మాజీగూడెంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

లింగపాలెం: జగనన్న ప్రభుత్వం మరలా అధికారంలోకొస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, టీడీపీ వస్తే రద్దైపోతాయని ధర్మాజీగూడెం సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి వరప్రసాద్ అన్నారు. మండలంలోని మేజర్ పంచాయతీ ధర్మాజీగూడెంలో బుధవారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కె.విజయరాజు, కె.సునీల్ కుమార్‌ల విజయం కోరుతూ ఆ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ సారథి జగన్‌ను సీఎంగా చేసుకోవడమే మన కర్తవ్యంగా భావించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్తూరి మౌనిక, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, మోరంపూడి జగన్, లిడ్‌క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, గ్రామాధ్యక్షుడు మేకల రాజు, జిల్లా విజిలెన్స్ మోనటరింగ్ సభ్యుడు భూపతి పుల్లయ్య, మండల బూత్ కన్వీనర్ ఉప్పలపాటి గోపి, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి నూతులపాటి శ్రీను, నాయకులు గారపాటి రాంబాబు, గుండిమెడ శ్రీను, వలీ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో అప్రమత్తంగా ఉండాలి



ఎన్నికల చెక్ పోస్ట్ లో రికార్డులు పరిశీలిస్తున్న జంగారెడ్డిగూడెం సీఐ రాజేష్

కామవరపుకోట: సార్వత్రిక ఎన్నికల విధుల్లో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జంగారెడ్డిగూడెం సీఐ పి.రాజేష్ పేర్కొన్నారు. బుధవారం కామవరపుకోట ఎన్నికల చెక్‌పోస్ట్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ విధుల్లో ప్రతిఒక్కరు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. ఆధారాలు లేని రూ.50 వేలకు పైబడి ఉన్న నగదును స్వాధీనం చేసుకుంటామని సీఐ రాజేష్ తెలిపారు. ఇప్పటికే కామవరపుకోట చెక్‌పోస్ట్‌లో వాహనాల తనిఖీల్లో 25 కేసులు నమోదు కావడం సిబ్బంది పనితీరుకు దర్పణమన్నారు. తనిఖీ రిజిస్టర్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో చెక్‌పోస్ట్ ఎన్నికల అధికారి మహమ్మద్ మోహిద్దీన్, హెడ్ కానిస్టేబుల్ కె.రమేష్, కానిస్టేబుల్స్ కె.రామకృష్ణ, సూర్యరావు పాల్గొన్నారు.

జగన్‌తోనే పారదర్శక పాలన

ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి



పోలవరం మండలంలో ప్రచారం చేస్తున్న తెల్లం రాజ్యలక్ష్మి

పోలవరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయని వైఎస్సార్ సీపీ పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి అన్నారు. పోలవరం మండలం ఎల్‌ఎన్‌డీపేట, కొండ్రుకోట పునరావాస కేంద్రం, చేగొండిపల్లి, సింగనపల్లి, గుంజవరం, వింజరం, ఇటికిలకోట, రామయ్యపేట గ్రామాల్లో ఆమె విస్తృత ప్రచారం చేశారు. రాజ్యలక్ష్మికి మహిళలు హారతులిచ్చి పువ్వులు చల్లుతూ స్వాగతం పలికారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, అందుకు తనను, ఎంపీ అభ్యర్థి కారుమూరు సునీల్‌కుమార్‌ను ఫ్యానుగుర్తుపై ఓట్లేసి గెలిపించాలని ఓటర్లను రాజ్యలక్ష్మి అభ్యర్థించారు. వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా ప్రజలకు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని ఆమె అన్నారు. 1వ తేదీ ఉదయాన్నే వృద్ధులకు పింఛన్‌లు కూడా అందజేశారని, గత రెండు నెలలుగా చంద్రబాబు చేసిన కుట్రలు కారణంగా పింఛన్లు తీసుకోవడానికి లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే నేరుగా పెన్షన్‌లు ఇంటికే అందుతాయని చెప్పారు. మరిన్ని పథకాలు కొనసాగాలంటే మరోసారి జగన్‌ను సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. టీడీపీ హయాంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా తెల్లం బాలరాజు ప్రజలకు అనేక సేవలు అందించారని, తాను కూడా అదే రీతిలో ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. గిరిజన మహిళలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. జై జగన్, జైజై జగన్ అంటూ యువత మోటార్ సైకిళ్లపై భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్ పునరుద్ధరణ



ఆందోళన చేస్తున్న కొరివిగూడెం వాసులు

టి.నరసాపురం: టి.నరసాపురంలో మంగళవారం వీచిన ఈదురుగాలులకు కొరివిగూడెంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గత 24 గంటలుగా విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కాకపోవడంతో స్థానికంగా మంచినీటి ఎద్దడి ఏర్పడింది. దీంతో కొరివిగూడెంవాసులు మహిళలు టి.నరసాపురం సబ్‌స్టేషన్ వద్ద ఖాళీ బిందెలతో ఆందోళన చేశారు. సమస్యను సాక్షి పత్రిక కామవరపుకోట ఏడీ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. మూడు స్తంభాల పొడవునా తెగి పడిన విద్యుత్ వైర్లను పునరుద్ధరించి త్రీఫేజ్ విద్యుత్ సరఫరా ఇచ్చారు. పునరుద్ధరణ పనుల్లో టి.నరసాపురం సబ్ ఇంజినీర్ బాజీ, ఎల్ఐ ప్రసాద్, లైన్‌మన్ రవి పాల్గొన్నారు. విద్యుత్ పునరుద్ధరణతో గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన ఏడీ శ్రీనివాస్‌కు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి



జంగారెడ్డిగూడెంలో ప్రచారం చేస్తున్న మాదిగమహాసేన నాయకులు

జంగారెడ్డిగూడెం: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కంభం విజయరాజు, కారుమూరి సునీల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాదిగ మహాసేన అధ్యక్షుడు కొరిటిపాటి ప్రేమ్‌కుమార్ కోరారు. జంగారెడ్డిగూడెంలో పలువాడల్లో బుధవారం వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అనంతరం మాదిగ మహాసేన ఆధ్వర్యంలో ప్రేమ్‌కుమార్ విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా బుధవారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం మాదిగల సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాదిగలందరు జగన్‌మోహన్ రెడ్డి వల్లే ఒక మంచి స్థాయిలో ఉన్నారని స్పష్టం చేశారు. విద్య, వైద్యం అనేక రంగాల్లో మెరుగైన పాలన జగన్ చూపించారని చెప్పారు. రాష్ట్రంలోనే ఎన్నడు లేని విధంగా మినిస్టర్ కోటలో మొట్టమొదటిసారిగా ఒక మాదిగ మహిళకు హోం శాఖ ఇచ్చారని అన్నారు. మున్సిపల్ శాఖ విద్యా శాఖలో కూడా మాదిగలకు సముచిత స్థానం కల్పించారని, ఎమ్మెల్యేలు, ఎంపీ అభ్యర్థులను మంచి మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పుడి వీరాంజనేయులు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి ముప్పిడి శ్రీనివాసరావు, దిర్శిపాము ధనలక్ష్మి రాజేష్, నేకూరి కిషోర్, రవి, కొత్తూరు పెద్ద, మద్రి నాగరాజు, తడికమల్ల రామనాథ్, నాగార్జున, మంచాల ఏసు, గుంటూరు జిల్లా మాదిగ మహాసేన అధ్యక్షుడు కూచిపూడి గోపి, పత్తిపాడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిలుక రమేష్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షుడు కొదమల వినయ్, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి దొప్పలపూడి యలమంద తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ శ్రేణుల ప్రచారం



కొయ్యలగూడెం : సీతంపేటలో ప్రచార నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



టి.నరసాపురం: బొర్రంపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కొయ్యలగూడెం: వైఎస్సార్ సీపీ శ్రేణులు మండలంలో బుధవారం విస్తృత ప్రచారం చేశారు. 18 పంచాయతీల పరిధిలో గడపగడపకు వెళ్లి పార్టీ మేనిఫెస్టో అంశాలను వివరిస్తూ ప్రచారం చేశారు. సీతంపేట గ్రామంలో సర్పంచ్ తోటకూర పద్మావతి, ఏఎంసీ డైరెక్టర్ తోట జయబాబుల ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కారుమూరు సునీల్, తెల్లం రాజ్యలక్ష్మిలను ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కొయ్యలగూడెం, యర్రంపేట, సరిపల్లి గ్రామాల్లో యువకులు ర్యాలీ నిర్వహిస్తూ ప్రచారం చేశారు.

జగన్ విజయం తథ్యం

టి.నరసాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తిరిగి రాజ్యాధికారం చేజిక్కించుకోవడం తథ్యమని జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణరాజు అన్నారు. టి.నరసాపురం మండలం బొర్రంపాలెంలో మాజీ ఎంపీపీ కొత్త ప్రకాష్‌బాబు, పార్టీ నాయకులు అభిషేక్, అనిల్ తదితరులతో కలిసి బుధవారం సాయంత్రం ఆయన ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాల వల్ల అన్ని వర్గాల ప్రజలకూ మేలు చేకూరిందన్నారు. పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి, ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్‌లకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కొనకళ్ల సర్వేశ్వరరావు, మునేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

INVITING FOR QUOTATION

We are inviting sealed and computerized quotations from experienced contactors/service providers for desiltaion, bund embankment and gravel filling work for minor/GP irrigation tank new MPT works, farm ponds and trench-cum-bund works in Eluru district and Giddalur area of Prakasm District. The last date for submitting the sealed quotations is 14th May, 2024.

BAIF DEVELOPMENT RESEARCH FOUNDATION-A.P.
H.No.23-1185, Ward No.26, Vishnukundi Nagar, Vinukonda Palanadu District.AP
Cont 7799919955,9182446390

చంద్రబాబును నమ్మి ఓటేస్తే ముంచేస్తారు

హోం మంత్రి తానేటి వనిత



జాజులకుంట పంచాయితీ పరిధిలో మాట్లాడుతున్న హోం మంత్రి వనిత

ద్వారకాతిరుమల: దగా, మోసం, వంచనకు కేరాఫ్ అడ్రస్ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అని, బాబును నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచేస్తారని రాష్ట్ర హోం మంత్రి, వైఎస్సార్ సీపీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత ప్రజలను హెచ్చరించారు. ద్వారకాతిరుమల మండలం మలసానికుంట, జాజులకుంట, రాజుపాలెం, తిరుమలంపాలెం గ్రామాల్లో బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వనితకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా గుమ్మడి కాయలతో దిష్టి తీశారు. మలసానికుంట గ్రామంలో ఉపాధి కూలీలతో ఆమె కాసేపు ముచ్చటించారు. అనంతరం ప్రచారంలో ఆమె మాట్లాడుతూ అధికారం కోసం చంద్రబాబు ఎంతకైనా దిగజారుతారని ఆరోపించారు. 2014 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి పోటీ చేశాయని, అప్పట్లో చంద్రబాబు 600కు పైగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని చెప్పారు. గెలిచిన తర్వాత వాటిలో ఏ ఒక్క హామీని అమలు చేయలేదని గుర్తుచేశారు. ఎన్నికల మేనిఫెస్టోను వెబ్‌సైట్‌లో కనపడకుండా చేశారని తెలిపారు. 2024 ఎన్నికలకు సంబంధించి టీడీపీ, జనసేన ఉమ్మడిగా ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అమలు సాధ్యం కాదని గ్రహించిన బీజేపీ నాయకులు మేనిఫెస్టో కాపీలను ముట్టుకోవడానికి కూడా ఇష్టపడటం లేదన్నారు. దీన్ని ప్రజలంతా గమనించాలని కోరారు. 2014లో డ్వాక్రా, రైతు రుణమాఫీ చేస్తామని చంద్రబాబు మోసం చేశారని, మళ్లీ అదే తరహాలో ఇప్పుడు సూపర్ సిక్స్ అంటూ మోసం చేసేందుకు చూస్తున్నారని వివరించారు. జగనన్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడూరి శ్రీనివాస్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, ఎంపీపీ బొండాడ మోహిని, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, సర్పంచ్‌లు బత్తుల బేబి శాంతి, పల్లి నిర్మల ప్రసాద్, పోల్కంపల్లి అనీల్, కుంటం స్వర్ణలత, కేతా సుబ్రహ్మణ్యం, పెద్దిన దిలీప్, ఎంపీటీసీలు వసంతాటి లక్ష్మి, ఆకుర్తి సత్యనారాయణ, పాకలపాటి త్యాగ భీమేశ్వరరావు, బొండాడ వెంకన్నబాబు, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, బత్తుల విజయశేఖర్, భోగరాజు పెద్ద చిన్ని, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ బాషా, మల్లెపూడి నాగమణి, అచ్యుత ఏసుబాబు, ములకాల పెద్ద పానకాలు, కంచుం అంజిబాబు, బలుమూరి మోహన్‌రావు తదితరులున్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్



పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంలో పర్యవేక్షిస్తున్న ఆర్వో ముక్కంటి, నగర కమిషనర్ వెంకటకృష్ణ

ఏలూరు టౌన్: ఏలూరు వన్‌టౌన్ కోటదిబ్బ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాల వద్ద పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతుందని ఏలూరు నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముక్కంటి తెలిపారు. ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశామని చెప్పారు. మినీ వైద్య శిబిరం, తాగునీరు, షామియానా టెంట్లు, కుర్చీలు, కూలర్లు సైతం ఏర్పాటు చేశామని తెలిపారు. ముక్కంటితోపాటు ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ కేంద్రంలోనే ఉంటూ పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి ఏలూరు నియోజకవర్గంలో 1949 మంది ఓటర్లకు 1867 మంది తమ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్టు చెప్పారు. జిల్లా పరిధిలో ఏలూరులో 376 మందికి 355 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఇతర జిల్లాలకు చెందిన వారు 551 మందికి 334 మంది ఓటు వేశారని చెప్పారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పోలవరం డివిజన్
9951602915 (పోలవరం)
9505508399 (చింతలపూడి)
Office mail : tpgadvt@gmail.com